పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు డిమాండ్ చేశారు. మంగళవారం పెన్షనర్స్ సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం వేతన సవరణ బకాయిలు, కరువు భత్యం చెల్లించకుండా పెన్షనర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి ఉద్దిరాల సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ తోరం కేశవరావు, ప్రసాద్, అరవ సత్యనారాయణమూర్తి, కొండా సూర్యనారాయణ, సామర్లకోట సుబ్బారావు, దానియేలు, అంజూరి సూర్యారావు, శ్రీరంగం వెంకటేశ్వరరావు, కొంజర్ల వెంకటరత్నం, అప్పారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రవాణా శాఖలో స్మార్ట్ జాడేదీ..!

- లైసెన్స్‌లు, ఆర్‌సిల కోసం ఎదురుచూపు
- తనిఖీలు, జరిమానాలతో జనం బెంబేలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రవాణా శాఖను 'స్మార్ట్‌కార్డుల' కొరత వేధిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాహన యజమానులకు, డ్రైవింగ్ లైసెన్సుదారులకు స్మార్ట్ కార్డులు అందజేస్తామని ప్రకటించింది. ఈ ప్రకటన చేసి ఏడాది గడిచినా నేటికీ ఆచరణలో అమలుకు నోచుకోలేదు. డ్రైవింగ్ లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన కార్డులు పంపిణీ రెండేళ్ల క్రితం నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తిరిగి పంపిణీ పునః ప్రారంభిస్తామనడంతో వాహనచోదకులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కార్డులు సరఫరా చేసే దిశగా అడుగులు పడలేదు. గతంలో ఆర్‌సి కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు మంజూరైన కొన్ని రోజులకే పోస్టల్ శాఖ ద్వారా వాహన చోదకుల ఇంటికే పంపించేవారు. ప్రస్తుతం డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్లు చేసుకునే వారంతా ప్రైవేటు నెట్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. అక్కడ నుంచి లైసెన్స్ పేపరును డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. వాటినే వినియోగించుకుంటున్నారు. కార్డులు తమ వెంట తీసుకువెళ్లేందుకు వాహన చోదకులకు సౌకర్యంగా ఉండేవి. అవి లేకపోవటంతో పోలీసు శాఖ నిర్వహించిన తనిఖీలలో అన్ని పత్రాలు ఉన్నప్పటికీ సకాలంలో లేకపోవవడంతో అవస్థలు పడుతున్నారు.

తనిఖీలు, జరిమానాలతో బెంబేలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాహనదారులను స్మార్ట్‌గా దోచుకుంటున్నాయి. రహదారి భద్రత సాకుతో వివిధ రకాల చలానాలు ఘణనీయంగా పెంచిన విషయం తెలిసిందే. స్మార్ట్ కార్డుల కోసం ఆన్‌లైన్‌లో రూ.235 చొప్పున వసూలు చేస్తున్నారు. కార్డు ఫీజు రూ.200, పోస్టల్ ఛార్జీలు రూ.32, ఇతరత్రా రూ.3 కలిపి వసూలు చేస్తున్నారు. జిల్లాలో రవాణా శాఖతో పాటు, పోలీసుల తనిఖీలు, జరిమానాలు యథాతథంగా కొనసాగుతున్నాయి. దీంతో వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శాఖ అధికారులకు అధికారులు లైసెన్స్‌ల జారీ, వాహనాల తనిఖీ చేసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలతో పాటు రహదారులపై వాహనాల తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలి. పోలీసు శాఖ సైతం చలాన్ల రూపంలో రెవెన్యూపై దృష్టి సారించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశిస్తోందని సమాచారం. వాహనదారులకు అందించాల్సిన సేవలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. వేలాదిగా పెండింగ్‌లో పడుతున్నాయి. మరోవైపు పోలీస్ శాఖ కూడా డ్రైవింగ్ లైసెన్స్‌లపై దృష్టి పెడుతోంది. వాహనదారులను ప్రశ్నిస్తోంది. స్మార్ట్ కార్డులు లేకపోవడం వల్ల ఇటీవల టెస్ట్‌ల్లో ఉత్తీర్ణులైన వారంతా డ్రైవింగ్ లైసెన్సులు పొందలేకపోతున్నారు. తనిఖీల సమయంలో రూ. వేల్లో చలాన్లు చెల్లించాల్సి వస్తోంది.

లైసెన్స్‌లు, ఆర్‌సిల కోసం వాహనదారుల క్యూ

డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఆర్‌సి కోసం వాహనదారులు క్యూ కడుతున్నారు. జిల్లాలో రెండేళ్లుగా సుమారు లక్షకుపైగా వాహనాల రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలుస్తోంది. ఎవరికీ ఆర్‌సి కార్డులు జారీ చేయలేదు. రిజిస్ట్రేషన్ ఫీజులు, డ్రైవింగ్ లైసెన్సుల మంజూరుతో పాటు, జరిమానా రూపంలోనూ రూ.కోట్లలో ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది. ఈ నేపథ్యంలో జాతీయ, రాష్ట్ర రహదారులపై నిత్యం వాహనాల తనిఖీలు విస్తృతంగా సాగుతున్నాయి. బైకులతో పాటు భారీ వాహనాలు, ఆటోలకు జరిమానాలు విధిస్తున్నారు. లక్ష్యాలను చేరుకోకుంటే ప్రభుత్వం నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నాయని సమాచారం. ఏటా పెరుగుతున్న లక్ష్యాలను చేరుకోలేని పక్షంలో క్షేత్రస్థాయి సిబ్బందిపై మరింత ఒత్తిడి పెరుగుతోందని తెలుస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సుల కార్డులు జారీ చేయాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు (ఫైల్ ఫోటో)

అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నోడల్ అధికారులు ప్రతిరోజూ తప్పనిసరిగా తమకు కేటాయించిన వార్డుల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ పి.ప్రశాంతి ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం వినాయక చవితి పందిళ్ల అనుమతులు, వార్డు సచివాలయాల పనితీరు, డ్రెయిన్ మేనేజ్‌మెంట్, డోర్ టూ డోర్ చెత్త సేకరణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, రెవెన్యూ కలెక్షన్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం సహా పలు అంశాలపై నోడల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వార్డు సచివాలయాల ఉద్యోగులతో వారానికోసారి తప్పనిసరిగా రివ్యూ నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనల సమయంలో డీటెయిల్డ్ నోట్ కచ్చితంగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. దీని ద్వారా ఇన్‌స్పెక్షన్ సమయంలో రిమార్క్స్ రాసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పైపులైనుల లీకులకు సంబంధించి పదేపదే ఫిర్యాదులు అందుతున్నాయని.. ఇంజినీరింగ్ విభాగపు అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ఒక ప్రక్రియగా డంపింగ్ యార్డులో కార్యక్రమాలు సరిగా జరగడం లేదన్నారు. వర్మికంపోస్టింగ్, తడి పొడి చెత్తలను వేరుచేయడం కూడా సరిగ్గా జరగడం లేదన్నారు. అనుమతులు లేని ఫ్లెక్సీలను తొలగించడంలో తాత్సారం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను ప్రశ్నించారు. ఎంతమంది ఫ్లెక్సీలు పెట్టుకోవడానికి అనుమతుల కోసం వస్తున్నారని ఆరా తీశారు. వినాయక చవితి పండుగకు సంబంధించి ఇప్పటివరకు ఇచ్చిన అనుమతులను పరిశీలించి సచివాలయాల వారీగా రిపోర్ట్ అందజేయాలన్నారు. ప్రసాదాల పంపిణీకి ఎక్కడా ప్లాస్టిక్ ప్లేట్లను వినియోగించకూడదని, అన్నదానాలకు అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. నోడల్ అధికారులు అందరికీ వైర్‌లెస్ సెట్లను అందజేయాలని.. దీని ద్వారా కమ్యూనికేషన్ సులభతరం అవుతుందన్నారు. వినాయక చవితి పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని తెలియజేశారు. వినాయక చవితి నిర్వహించే కమిటీలకు దిశా నిర్దేశం చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేలా వారికి సూచనలు ఇవ్వాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎంహెచ్‌ఒ వినూత్న, రెవెన్యూ అధికారి సిహెచ్ శ్రీనివాసరావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఇఇలు మాధవి, రీటా, మదర్సా అలీ పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం

ప్రజాశక్తి-తాళ్లపూడి

సమాజానికి ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా, ప్రభుత్వ ఉద్యోగుల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని కొవ్వూరు రూరల్ సిఐ విజయబాబు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న వివిధ శాఖల ఉద్యోగులను తాళ్లపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా సత్కరించారు. పురస్కారాలు అందుకున్న కొవ్వూరు రూరల్ సిఐ విజయబాబు, తాళ్లపూడి ఎస్ఐ రామకృష్ణ, ఎంపిడిఒ ఎస్.వేణుగోపాల్ రెడ్డి, ఎంఇఒ-2 నెహ్రూజీ, ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు, అన్నదేవరపేట పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ స్వర్ణలత వైద్య సిబ్బంది నవీన్, రాయ్, శ్రీనివాస్‌ను సత్కరించారు. ఆర్ఐ రామకృష్ణ, ఎంఇఒ-1 బాలామణి, వ్యవసాయ శాఖ అధికారి రుచిత, వైద్యాధికారి అన్నపూర్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్, రాజా, రామకృష్ణ, గుప్తా, సత్యనారాయణ, బ్రహ్మానందం, గోపాలకృష్ణ, శ్రీనివాస్, ఉదయ భాస్కర్, చినబాబు, నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ సభ్యులతో సన్మాన గ్రహీతలు

ఫుట్‌బాల్ జట్టుకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమండ్రి లోని ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని సాయి మాధురి జాతీయ ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైంది. సెప్టెంబర్‌లో నెల్లూరులో జరిగే జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే జట్టులో సాయి మాధురి ఉంటుంది. ఆమెను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె అభినందించారు.కళాశాల స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి ఎం.ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు పివివి.లక్ష్మి, టి.విజయ్ దుర్గ అభినందించిన వారిలో ఉన్నారు.

సాయి మాధురి

పలుచోట్ల వైసిపి బాబు ష్యూరిటీ..

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని ఎస్.ముప్పవరం, నందిగంపాడులో మంగళవారం మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలు, మోసపు వాగ్దానాల్లో గిన్నిస్ రికార్డు పొందారన్నారు. మూడు పార్టీలతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి మరలా తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నాపరు. సంవత్సరపాటు అమలు చేయాల్సిన హామీల్లో కోతలు విధించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మట్ట వెంకట్రావు, ఎంపిపి మట్ట వీరాస్వామి, ఎస్.ముప్పవరం సర్పంచ్ ముప్పిడి మహాలక్ష్మి, నందిగంపాడు సర్పంచ్ కుదప రాంబాబు, జుట్ట ఏడుకొండలు, కంఠమని రమేష్, ఉప్పులూరు సూరిబాబు, ఇంటి వీర్రాజు, బొర్రా కృష్ణ పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

టిడిపి నేత సత్తిబాబుకు ఎంఎల్ఎ నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని గుమ్మళ్ళదొడ్డికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఏగి సత్తిబాబును జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ మంగళవారం పరామర్శించారు. ఇటీవల సత్తిబాబు రోడ్డు ప్రమాదానికి గురవడంతో ఆయనను ఎంఎల్ఎ నెహ్రూ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, గోకవరం సొసైటీ చైర్మన్ గాజంగం సత్తిబాబు, కోట సూరిబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, దాసరి సీతారామ్, మండిగ గంగాధర్, ఈది అశోక్, యూనిట్ ఇన్‌ఛార్జి ఎస్.బాబు, పిఎంపి అధ్యక్షులు చిన్ని పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం, ఉండ్రాజవరం

ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్టు జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం గోకవరం మండలం వెదురుపాకలో ఆయన స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో పగడ్బందీగా స్మార్ట్ రేషన్ కార్డులకు రూపకల్పన చేసిందన్నారు. ఇప్పుడు వరకు ఉన్న రేషన్ కార్డులో ఆ కుటుంబానికి చెందిన సభ్యులందరి ఫోటో ఉండేదని, ఇప్పుడు ఆ స్థానంలో కుటుంబ యజమాని ఫోటో ఉంటుందని తెలిపారు. స్మార్ట్ కార్డులు బ్యాంక్ డెబిట్ కార్డు, ఏటిఎం తరహాలో ఉంటుందన్నారు. స్మార్ట్ ఈపాస్ మిషన్లను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తేనుందని తెలిపారు. ఈ విషయంలో సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1967లో సంప్రదించవచ్చని ఎంఎల్ఎ నెహ్రూ తెలిపారు.

ఉండ్రాజవరం పాత రేషన్ కార్డుల స్థానే కొత్త స్మార్ట్ రైస్ కార్డులను లబ్ధిదారుల ఇళ్ల వద్ద అందజేస్తున్నట్లు తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్ తెలిపారు. మండలానికి సంబంధించి 23,872 స్మార్ట్ రైస్ కార్డులు సిద్ధం కాగా మంగళవారం నుంచి మండలవ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో సచివాలయ సిబ్బంది కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రమైన ఉండ్రాజవరంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వీరమళ్ల బాలాజీ, విఆర్‌ఒలు సమీప రేషన్ షాపులో లబ్ధిదారులకు అందించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ వాసుదేవరావు

జడ్‌పిహెచ్‌ఎస్‌లో డిఇఒ తనిఖీలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పిడింగొయ్యి జడ్‌పి ఉన్నత పాఠశాలలో డిఇఒ కె.వాసుదేవరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు యూనిఫాం వేసుకుని రాకపోవడాన్ని గుర్తించారు. ప్రతి రోజూ యూనిఫామ్ వేసుకుని రావాలని, దీని వల్ల క్రమశిక్షణ అలవడుతుందని ఆయన విద్యార్థులకు సూచించారు. శ్రద్ధగా విద్యను అభ్యసించాలని, మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదువుకోవాలని ఆయన విద్యార్థులకు చెప్పారు. మధ్యాహ్న భోజన వంట శాలను పరిశీలించారు. ఆయన వెంట హెచ్‌ఎం పి.సుజాత, ఉపాధ్యాయులు ఉన్నారు.

రేషన్ షాపుల వద్ద మహిళల క్యూ

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో రేషన్ షాప్‌ల వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల కోసం మహిళలు బారులు తీరారు. గతంలో అమ్మబడి రేషన్ కార్డుల్లో మహిళల పేర్లతో ఇవ్వగా. ఈ ప్రభుత్వం ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులో కూడా ఇంటి యజమానిగా మహిళలను గుర్తించారు. మహిళల పేరే స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

ప్రజాశక్తి-కడియం, సీతానగరం

కడియం మండలంలోని పొట్టిలంకలో లూథరన్ ఆవరణలో మంగళవారం మదర్ థెరిస్సా 116 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయవాది బడుగు సత్తిబాబు, మదర్ థెరిస్సా సేవా సంఘం అధ్యక్షుడు నక్కా వెంకట రత్నరాజు, నవీన్ మదర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు, చాక్లెట్‌లు, బిస్కెట్‌లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె తన జీవితం అంతా పేదల సేవకే అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నక్కా చంటిబాబు, కొల్లపు వీరన్న, కొండేపూడి చిన్ని, గుమ్మడి అర్జున్, బడుగు గణేష్, నక్కా బాబు, దాసి రాజు, యాళ్ల సురేష్, నెల్లి తేజ, నెరిమెల్లి ప్రవీణ్ కుమార్, అర్ధాల కుమార్, నక్క అనుబాబు పాల్గొన్నారు.

సీతానగరంలో డాక్టర్ బాబు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడారు. మదర్ థెరిస్సా మానవ సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, ఆమె జయంతి రోజున రక్తదానం వంటిగొప్ప కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, సమాజం పట్ల తమ బాధ్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు వీల్‌ఛైర్స్, ఆర్థిక సాయం, పాఠశాలలో కుర్చీలు, ఫ్యాన్స్ అందజేశారు.

మదర్ థెరిస్సా జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా

వైద్యాధికారి రామలక్ష్మికి మదర్ థెరిస్సా అవార్డు

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం ప్రభుత్వాసుపత్రిలో ప్రధాన వైద్యురాలు రామలక్ష్మి ఉత్తమ సేవలను గుర్తించి మదర్ థెరిసా జాతీయ సేవా 2025 పురస్కారం అందజేశారు. రామలక్ష్మిని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ, పిట్ట అరుణ్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

పలుచోట్ల మంగళవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉండ్రాజవరం సత్యవాడ ఎస్ఐఎస్‌ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు మంగళవారం మట్టి వినాయకుని విగ్రహాలు తయారు చేశారు. హెచ్‌ఎం బి.సూర్యకాంతం, డ్రాయింగ్ మాస్టర్ బి.పోతురాజు, క్రాఫ్ట్ టీచర్ ఎస్.లక్ష్మి నిర్మల, విద్యార్థులు సుమారు 40 విగ్రహాలు తయారు చేశారు.

పెరవలి అన్నవరప్పాడు సొసైటీ అధ్యక్షుడు పొప్పొప్పు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెరవలి, ఉండ్రాజవరం, మోర్త, కానూరు, నిడదవోలులో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పిండి సూరిబాబు, పొప్పొప్పు శివ, బోడపాటి గణేష్, దేగల అన్నవరం, శిరగం గణపతి పాల్గొన్నారు.

తాళ్లపూడి మానవత సేవా సంస్థ ప్రతినిధులు, పాఠశాల యాజమాన్యాలు ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. తాళ్లపూడి బస్టాండ్ సెంటర్ , వివిధ పాఠశాలల్లోనూ మట్టి వినాయకుడి ప్రతిమలను అందజేశారు.

నిడదవోలు రోటరీ క్లబ్ అఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ మీసాల శివరామ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. సెక్రెటరీ దారపురెడ్డి శ్రీరామ ప్రతాప్, పొలదాసు శ్రీనివాసరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, గాజుల రంగారావు, గుంటుపల్లి శివకుమార్, పొన్నా సుబ్రమణ్యం, చిక్కాల రాజా, ఎండి.ఫయాజ్, మారిశెట్టి అమ్మిరాజు, కేదారిశెట్టి రవికుమార్, సానెపు వెంకట సుబ్బారావు కాళ్ల రాంబాబు, చేబోలు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వేగవంతంగా స్వమిత్వ సర్వే

ప్రజాశక్తి-చాగల్లు

మండల పరిధిలోని పది గ్రామపంచాయతీల్లో స్వమిత్వ సర్వే సాగుతోంది. ఇప్పటివరకు మండలంలో 43 శాతం సర్వే పూర్తయ్యిందని డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎస్.ముప్పవరం, ఊనగట్ల, బ్రాహ్మణగూడెం, ధారవరం పంచాయతీల్లో స్వమిత్వ సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం సర్వే చేసిన డేటా ఆన్‌లైన్ పనులను(వెక్టరైజేషన్) పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఈ స్వమిత్వ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, సర్వే సిబ్బంది కోరిన సమాచారాన్ని, సంబంధిత ఆధార పత్రాలను అందజేయాలని కోరారు. ఈ సర్వే అనంతరం గృహ యజమానులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ అలీ, దొరబాబు, సుబ్బలక్ష్మి, చాంద్ బేబీ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గోపాలపురం

గ్రామీణ, పల్లె ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ యండపల్లి శేఖర్ బాబు సూచించారు. మంగళవారం మండలంలోని గోపవరంలో మానవత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏలూరు ఆశ్రమం హాస్పటల్ వారిచే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ బాబు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ఎక్స్‌రే, స్కానింగ్, కంటి పరీక్షలు, ఇసిజి వంటి వైద్య సేవలందించినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన మానవత సభ్యులను ఆయన అభినందించారు. ఆశ్రమం హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్యులకు మానవత సంస్థ మెమెంటోలతో సత్కరించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్య సేవలందించారని తెలిపారు. మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు, మండల ట్రెజరర్ గడ జోగేంద్ర ప్రసాద్, జుత్తుగ సూర్య చంద్రం, మానవత సభ్యులు ఆర్.హేమంత్, కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

నిమజ్జనాలలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వినాయక చవితి నిమజ్జనాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ సూచించారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం కార్యక్రమాల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్‌కు ఎక్కడా అంతరాయం లేకుండా పందిళ్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిషేధించాలన్నారు. మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని పేర్కొన్నారు. ప్రసాదాల పంపిణీకి ఎక్కడా ప్లాస్టిక్ ప్లేట్లను, గ్లాసులను వినియోగించకూడదని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల తర్వాత మైక్ సెట్లు, డిజెలు పూర్తిగా నిషేధమని తెలిపారు. ఈ సమీక్షలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎంహెచ్‌ఒ వినూత్న పాల్గొన్నారు.

గోపాలపురం విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి దేవరపల్లి సిఐ నాగేశ్వర్ నాయక్ సూచించారు. మంగళవారం గోపాలపురం రెడ్డి ఫంక్షన్ హాల్లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్ఐ కె.మనోహర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ప్రతిష్టించే రోజు నుంచి నిమజ్జనం చేసే వరకు ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వరాదని తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

చాగల్లు నెలటూరులో ఏర్పాటు చేసే గణపతి మండపాల ఆర్గనైజర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీసులు మంగళవారం అవగాహన సమావేశం నిర్వహిరంచారు. ఎస్ఐ కె.నరేంద్ర, కొవ్వూరు రూరల్ సిఐ విజయ్ బాబు, ట్రైనీ ఎస్ఐ ఆంజనేయ బాబు సదస్సునులో మాట్లాడారు.

గ్రావెల్ లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-గోపాలపురం

గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ లారీలతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, అతి వేగంగా నడుపుతున్నారంటూ రాంపాలెం గ్రామస్తులు మంగళవారం లారీలను అడ్డుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ మండలంలోని హుకుంపేట నుపంచి రాంపాలెం మీదుగా వారం రోజులుగా గ్రావెల్‌ను టిప్పర్ లారీలతో తరలిస్తున్నారు. రాత్రీ పగలూ అనే తేడా లేకుండా అతి వేగంగా లారీలను నడపడంతో రోడ్డు ధ్వంసం అవుతోందన్నారు. లారీలు వేగంగా నడపడంతో ఈ రోడ్డులో ప్రయాణికులు పాదచారులు, ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నామని తెలిపారు. దీంతో గ్రామస్తులు మంగళవారం ఆ గ్రావెల్ లారీలను అడ్డుకున్నారు. గ్రావెల్ ఎక్కడ నుండి ఎక్కడికి వెళుతోంది, ఎవరు అనుమతులు ఇచ్చారో చూపించాలంటూ గ్రామస్తులు నిలదీశారు. ధ్వంసం అయిన రోడ్డును బాగు చేయించాలని డిమాండ్ చేశారు. ఇకనుండి ఈ రోడ్డు మార్గంలో లారీలు రావంటూ డ్రైవర్లు ప్రాధేయపడడంతో దీంతో గ్రామస్తులు ఆ వాహనాలను విడిచిపెట్టారు.

గ్రామస్తులు నిలిపివేసిన లారీ

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని వడ్లూరులో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తిప్పాని రాజకుమార్ తెలిపారు. మంగళవారం వడ్లూరులో ప్రవహించే అత్తిలి కాలువలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో కాలువ లోపలికి వెళ్లి, ప్రమాదాల బారిన పడకుండా బారికేడ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బారికేడ్‌లను దాటి లోపలికి వెళ్ళరాదని, అధికారులు సూచించిన నిబంధనలు పాటించి, నిమజ్జనాన్ని పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

నేరాలు ఘోరాలు

నీలపల్లిలో దారుణ హత్య

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని నీలపల్లి చెక్ పోస్ట్ ప్రాంతంలోని మురళీ నగర్‌లో సోమవారం అర్ధరాత్రి దారుణ హత్య జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు యానంలోని కాకివారి వీధికి చెందిన పాలెపు శ్రీనివాస్(45) అంకాని రాజు స్నేహితులు. వీరిద్దరి మధ్య సెల్ ఫోన్ కోసం తగాదా వచ్చింది. దీంతో శ్రీనివాస్ తలపై రాజు రాయితో కొట్టి హత్య చేసి పరారైనట్లు తెలిపారు. గస్తీ తిరుగుతున్న యానాం పోలీసులు మృతదేహాన్ని గుర్తించారు. యానాం ఎస్ఐ పునీత్‌రాజ్, ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు, క్రైమ్ టీం, కోరంగి ఎస్ఐ సత్యనారాయణ అర్ధరాత్రి 12 గంటల సమయంలో సంఘటనా ప్రాంతానికి వెళ్లి మృతదేహాన్ని ప్రోక్లైనర్ డ్రైవర్ శ్రీనుగా గుర్తించారు. మృతుడికి భార్య వెంకటలక్ష్మి, కుమారుడు ఉన్నారు. మృతుడు భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

భర్తపై పెట్రోల్ పోసి నిప్పంటించిన భార్య

ప్రజాశక్తి - రావులపాలెం

భర్తపై పెట్రోలు పోసి అంటించిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ శేఖర్ బాబు తెలిపారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలపరిధి గోపాలపురం గ్రామానికి చెందిన మట్టా ఏంజెలీనా జెన్నిఫర్ థామస్ తన భర్త మట్టా శ్రీనివాస్ ప్రతీరోజూ తాగి వేధిస్తున్నాడు. వేధింపులు తాళలేక సోమవారం రాత్రి నిద్రపోతున్న భర్తపై అప్పటికే తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పు పెట్టడింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనపై ఎస్ఐ కెవి.రమణరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక వివాహిత అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన ఝాన్సీ అనే వివాహిత ఈనెల 24న ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే ఆ రోజు ఆమె సాయంత్రం అయినప్పటికీ తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలు పరిసర ప్రాంతాలు, బంధువుల ఇంటి వద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఆమె బంధువులు మంగళవారం స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదుకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని మంగళవారం లారీ ఢీ కొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని సోమిదేవరపాలెంకు చెందిన సాధనాల చిట్టిబాబు సైకిల్‌పై ఇంటికి వెళుతుండగా అతనిని అయినాపురం రోడ్డులో లారీ ఢీ కొంది. ఈ ఘటనలో చిట్టిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో గాయపడిన అతనిని హుటాహుటిన అంబులెన్సులో అమలాపురంలో ప్రయివేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

చెల్లికి విడాకులు ఇచ్చాడని బావపై దాడి

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలో క్రిస్టియన్ పేటకు చెందిన కొడమంచిలి ఉదయ్ కుమార్ కొంతకాలంగా భార్యతో దూరంగా ఉంటున్నారు. మంగళవారం ఆయన కుమార్తెను బైకుపై స్కూలులో దింపి తిరిగి వస్తుండగా అతని బావమరిది దొండపాటి సురేష్ కుమార్ ఆపి తగువు పడ్డాడు. నా చెల్లికి ఎందుకు విడాకులు ఇచ్చావని ఉదయ్ కుమార్‌ను కొట్టినట్టు బాధితుడు ఫిర్యాదు చేశాడని హెడ్ కానిస్టేబుల్ ఆర్.సాంబమూర్తి తెలిపారు.

బైకు చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలో క్రిస్టియన్ పేటకు చెందిన పీతల నాగార్జునకు చెందిన బైకు చోరీకి గురైనట్లు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎఎస్ఐ జిజి.ప్రకాష్ తెలిపారు. పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం రాత్రి పార్కింగ్ చేసిన బైకు చోరీ గురైనట్లు ఫిర్యాదులు పేర్కొన్నారని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు

గడ్డి మందు తాగిన యువకుడు మృతి

ప్రజాశక్తి - సీతానగరం

గడ్డి మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన వంగలపూడిలో చోటు చేసుకుంది. వంగలపూడికి చెందిన చిత్రా సూరిబాబు (24) నెల రోజుల క్రితం బీర్జాలకు సంబంధించి ఆపరేషన్ చేయించుకున్నాడు. అప్పటినుండి మానసిక ఆందోళన చెందుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి యువకుడు మరణించాడు. సీతానగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సారా రహిత గ్రామంగా నేమాం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నవోదయం పథకంలో సారా రహిత గ్రామంగా నేమాం గ్రామాన్ని గుర్తించినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.రామ్మోహన్ తెలిపారు. మంగళవారం నేమం గ్రామంలో సర్పంచ్ రామదేవపు సూర్యప్రకాష్‌రావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్, ఎక్సైజ్ సిబ్బంది, పంచాయతీ అధికారుల సమన్వయంతో నవోదయం పథకంపై విస్తత ప్రచారం చేయడం జరిగిందని చెప్పారు. ఈ నేపథ్యంలో మూడు నెలల నుంచి గ్రామంలో ఒక్క సారా కేసు నమోదు కాలేదన్నారు. దీంతో నేమాం గ్రామాన్ని సారా రహిత గ్రామంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ గ్రామ సభలో ఎక్సైజ్ ఎస్ఐ బిఎన్ఎస్.వరహాలు, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తతో పూడుకుపోయిన డ్రెయినేజీలు

రోడ్లు పైకి వస్తున్న మురుగునీరు

ప్రజాశక్తి - రామచంద్రపురం

జుత్తుకపేటలో డ్రెయినేజీల దుస్థితి

డ్రెయినేజీలు శుభ్రం చేయక పోవడంతో అవి చెత్తతో, మురుగునీరు రోడ్లపైకి వస్తుందని, తీవ్ర దుర్వాసనతో పాటు ఇక్కట్లకు గురవుతున్నామని జుత్తుక పేట ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తోటపేట గ్రామపంచాయతీ పరిధిలో గల జుత్తుక పేటలో 20 రోజులుగా డ్రెయినేజీలు చెత్తతో నిండిపో యాయి. దీనికి తోడు వర్షాలు కురవడంతో నిండిపోయిన డ్రెయినేజీల్లో మురుగునీరు రోడ్లపైకి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తాచెదారం పెరిగిపోయి మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో తీవ్ర దుర్వాసవెదజల్లు తోందన్నారు. ఈగలు, దోమలు విపరీతంగా పెరిగిపోయి పలు అనారోగ్యలకు గురవుతున్నామని జుత్తులపేట ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని వారు తెలిపారు. దీనిపై గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే డ్రెయినేజీల్లో పేరుకుపోయిన, చెత్త చెదారం తొలగించాలని రోడ్లపైకి మురుగునీరు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బ్లీచింగ్ చల్లించి, ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని జుత్తుకుపేట గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయాన్ని మండల అధికారులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నామని వారు ప్రజాశక్తికి తెలిపారు.

రంగా జానకి ప్రసాద్ మృతి

ప్రజాశక్తి - అంబాజీపేట

జానకిప్రసాద్ (చిన్నా) ఫైల్

అంబాజీపేట పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ మేడిది రంగా జానకీ ప్రసాద్ (చిన్నా) (55) సోమవారం మృతి చెందారు. సోమవారం రాత్రి ఆయన బైకుపై వెళుతుండగా కాలువలో జారిపడి మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. పాలగుమ్మి ప్రధాన పంటకాలువలో ఆయన మృతదేహాన్ని గుర్తించారు. ఆయనకు భార్య పావనీరాణి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు అమెరికాలో ఎంఎస్ చదువుతున్నారు. ఆయన మృతికి కూటమి నాయకులు, కార్య కర్తలు, అభిమా నులు, సంతాపం తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెట్రోల్ బంక్ వద్ద బాధితుల ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక బైపాస్‌లోని హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద స్థానికులు మంగళవారం ధర్నా చేశారు. గాడిమొగ పంచాయతీ పెద వలసల గ్రామానికి చెందిన రేకాడి శంకర్ మంగళవారం రూ.220కి పెట్రోల్ వేయమన్నాడు. పెట్రోల్ వేసిన తరువాత తన వాహనం మీటర్ సరిగా చూపించకపోవడంతో అనుమానం వచ్చి సక్రమంగా వేశారా? అని ప్రశ్నించాడు. వేశాను, అనుమానం ఉంటే చెక్ చేసుకో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో సీసా తీసుకుని వాహనంలో పెట్రోల్ బయటకి తీయగా అందులో లీటరు రాలేదు. పెట్రోల్ వేసినప్పటికే అందులో అర లీటరు పెట్రోల్ ఉంటుందని, జరిగిన మోసంపై బాధితుడు బంక్ యాజమాన్యం, సిబ్బందిని నిలదీశారు. విషయం తెలుసుకుని అక్కడి చేరుకున్న పలు గ్రామాల వాహనదారులు గతంలో తాము ఇలా మోస పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బంక్‌ను సీజ్ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోరంగి అడిషనల్ ఎస్ఐ ఎ. సత్యనారాయణ ఆందోళకారులతో మాట్లాడారు. జరిగిన మోసంపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆందోళనాకారులంతా పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి బంక్‌లో జరిగిన మోసంపై ఫిర్యాదు చేశారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెనుగుదురు పంచాయతీ పరిధిలో తడి, పొడి చెత్తపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అనుపమ పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే ఇఒపిఆర్‌డి సలాది శ్రీనివాసరావు పెద్దాపురప్పాడు గ్రామాన్ని సందర్శించి తడి, పొడి చెత్త విభజన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పినిశెట్టి వీరభద్రరావు, జి.చిరంజీవిశ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక మంగయ్యమ్మపేటలోని యుపిహెచ్‌సిలో హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గభవాని మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా మసులుకోవాలన్నారు. నివారణ మార్గాలు, అపోహలు, చికిత్స విధానాలు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వి.రాజు, పిహెచ్‌సి వైద్యులు వై.వినయ్‌కుమార్, హెచ్‌ఒ రమేష్ పాల్గొన్నారు.

రేషన్ షాపుల వద్ద మహిళల క్యూ

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో రేషన్ షాప్‌ల వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల కోసం మహిళలు బారులు తీరారు. గతంలో అమ్మబడి రేషన్ కార్డుల్లో మహిళల పేర్లతో ఇవ్వగా. ఈ ప్రభుత్వం ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులో కూడా ఇంటి యజమానిగా మహిళలను గుర్తించారు. మహిళల పేరే స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నారు.

అభిమానులకు ముద్రగడ లేఖ

ప్రజాశక్తి - కిర్లంపూడి

నన్ను అభిమానించే వారందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మంగళవారం ఒక లేఖను విడుదల చేశారు. వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తన కుటుంబానికి అండగా నిలిచిన వైసిపి నేతలతోపాటు, టిడిపి నేతలు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

31న రామచంద్రపురంలో జాబ్ మేళా

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక ఉపాధి భవన్‌లో ఈ నెల 31న జాబ్ మేళా నిర్వహిస్తారని మంత్రి సుభాష్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో మదర్‌సోన్, ముతూట్ ఫైనాన్స్, గూగుల్ పే కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. మదర్ సోన్ కంపెనీలో 10, ఇంటర్, డిగ్రీ, బి టెక్, డిప్లొమా, ఐటీఐ చదివిన 19 నుంచి 25 సంవత్సరాలలోపు పురుష అభ్యర్థులు, 19 నుంచి 32 సంవత్సరాలలోపు స్త్రీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ముతూట్ ఫిన్కార్ప్ కంపెనీలో ఏదైనా డిగ్రీ చదివిన 20 నుంచి 27 సంవత్సరాలలోపు పురుష అభ్యర్థులకు కోనసీమ, కాకినాడ జిల్లాలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా మొదటి ఆరు నెలలు రూ.10 వేల నుంచి రూ.14 వేలు తరువాత 18 వేలు నుంచి రూ.20 వేల జీతంతో పని చేయుటకు, గూగుల్ పే లో 18 నుంచి 40 సంవత్సరాల్లోపు డిగ్రీతో పాటు రెండు సంవత్సరాల అనుభవం కలిగిన పురుష అభ్యర్థులకు ఈస్ట్, వెస్ట్, కాకినాడ, ఏలూరు, కోనసీమ, వైజాగ్ జిల్లాలో రూ.35 వేల జీతంతో టీం లీడర్‌గా, 18 నుంచి 40 సంవత్సరాల్లోపు 10, ఆపై చదివిన పురుష అభ్యర్థులకు ఆంధ్ర ప్రదేశ్ మొత్తం పని చేసే విధముగా ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేయుటకు రామచంద్రపురం కెవిఆర్ హాస్పిటల్ వెనుక గల ఉపాధి భవన్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలు కోసం: 95154 81671 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మెయిన్ రోడ్ లో ధర్నా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కె.గంగవరం మెయిన్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమ శంకరం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ తదితరులు మాట్లాడుతూ బలవంతంగా బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను తక్షణమే నిలిపివేయాలని, ట్రూ-ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ భారాలు ప్రజలపై మోపొద్దని నినాదాలు చేశారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని విమర్శిం చారు. గతంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన నాయకులే ఇప్పుడు వాటిని అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ బిల్లులు పెరిగిపోయి ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, ఐదేళ్ల నాటి బిల్లులకు లోటు వచ్చిందనే పేరుతో ట్రూ-ఆఫ్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, అదనపు ఛార్జీల పేరుతో ప్రజల జేబులను ఖాళీ చేస్తున్నారని అన్నారు. ధర్నాలో ఐఎఫ్‌టియు నాయకులు, చింతా రాజా రెడ్డి, పిడిఎస్‌యు కరుపోతు నవీన్, రైతు కూలీ సంఘం నాయకులు జనపల్లి ప్రసాద్, రావి వెంకట్రావు, అనుసూరి సత్యనారాయణ, ఖండవల్లి శ్రీనివాస్, ఆటో కార్మికుడు కాశీ లెనిన్ బాబు, చెల్లె ధనలక్ష్మి, చల్లాపూడి సత్తమ్మ, రావి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరపిలేని వర్షం

ప్రజాశక్తి - రామచంద్రపురం

నిర్మానుష్యంగా ద్రాక్షారామ. యానాం రోడ్డు

వాయువ్య బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మంగళవారం ఉదయం నుండి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.దీనితో జనజీవనం అస్తవ్యస్తమైంది.బుధవారం వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని వ్యాపారులు పెద్ద ఎత్తున. సరుకులు, పూజాద్రవ్యాలు మార్కెట్లకు చేర్చారు. అయితే వర్షం వల్ల దుకాణాలు వేసుకునేందుకు వీలు పడక ఇక్కట్లకు గురయ్యారు. మరో వైపు వర్షాభావ పరిస్థితుల్లో సామాన్యులు బయటకు వచ్చి సామగ్రి కొనుగోలు చేయక పోవడంతో వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇక అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు మరో మూడు రోజులపాటు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరో వైపు ప్రయాణికులు ప్రయా ణాలు వాయిదా వేసుకోవడం తో మెయిన్ రోడ్లు నిర్మానుష్యంగా తయారయ్యాయి. మొత్తం మీద వర్షా లు చవితి ఉత్సవాలపై, వ్యాపారులపైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

గ్యాస్ లీకైన ప్రాంతాన్ని పరిశీలించిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 21వ తేదీ అర్ధరాత్రి దరియాలతిప్ప ఐలాండ్ నెంబర్ -3 సమీపంలో గోదావరి పాయలో గ్యాస్ పైప్‌లైన్ లీకైన ప్రాంతాన్ని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 20 ఏళ్లుగా ఒఎన్‌జిసి, రిలయన్స్ సంస్థలు యానంలో తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్న యువతకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. గత పాలకులు సంస్థకు సహకరించారే తప్ప యానాం యువతకు ఎలాంటి లబ్ధి చేకూర్చలేదన్నారు. కోట్లు రూపాయలు దోచుకుంటున్న సంస్థలకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ఆ సంస్థల వల్ల యానాం ప్రాంతమంతా ముప్పు ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఆర్‌ఎఒ మునిస్వామి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎస్‌పి చింతా కోదండరామ్, రైతులు తిరుకోటి నాగేశ్వరరావు, కమిడి బాలయోగి, సబ్బతి లోకేష్, సబ్బతి శ్రీనివాసరావు, కొల్లు చిన నూకంబరం, వాకపల్లి వెంకటేశ్వర రావు, తిరుకోటి చంటి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో మల్లాడి భేటీ

ప్రజాశక్తి - యానాం

కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలితో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించారు. యానాం గోదావరి నుంచి ఐలాండ్ నెంబర్ - 3 మీదుగా వెళ్లిన ఒఎన్‌జిసి పైపులైన్ లీకైన సంఘటన సంబంధించి కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు.

మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక డి కన్వెన్షన్ హాల్లో పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు పాల్గొని కమిటీ ఛైర్మన్ నూనె మంగలక్ష్మి, వైస్ ఛైర్మన్ మాదిరెడ్డి చంద్రశేఖర్, డైరెక్టర్లు చాగంటి వరలక్ష్మి, గోలి దేవి, గురజారపు దుర్గభవాని, గుత్తుల సూర్యావతి, జలదాని సుబ్రహ్మణ్యం, రేలంగి వెంకటరావు, కొమ్మిరెడ్డి వీర సత్యవేణి, సైనం సాల్మన్ రాజు, తలాటం నాగబాబు, త్సలికి దుర్గ, అమలదాసు ఏసుబాబు, గాదంశెట్టి శ్రీనివాస్, యాళ్ల వీరబాబులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ పి.శ్రీనివాస్, టిడిపి నాయకులు రాజా సూరిబాబురాజు, ఆర్‌డిఒ శ్రీరమణి, ఎంపిడిఒ శ్రీలలిత, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు పాల్గొన్నారు. తొలుత పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

మట్టి ప్రతిమలతో చవితి ఉత్సవాలు నిర్వహించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు


వినాయక ప్రతిమలు తయారుచేసిన దీప్తి స్కూల్ విద్యార్థులు

పర్యావరణానికి ముప్పు కలిగించకుండా మట్టితో తయారుచేసిన గణపతి ప్రతిమలతో ఉత్సవాలు జరుపుకోవాలని దీప్తి విద్యాసంస్థల కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. పసుపు, కుంకుమ, పలు రకాల పుష్పాలు, కొబ్బరి పీసు, పిండి, కూరగాయలు, పండ్లు వంటి పలు రకాలతో దీప్తి విద్యార్థులు మంగళవారం తయారు చేసిన వినాయక ప్రతిమల ప్రదర్శనను ఆకట్టుకుందన్నారు. వినాయక ప్రతిమలు తయారుచేసిన విద్యార్థుల ప్రతిభను కరస్పాండెంట్ తో పాటు యక్కల దేవర నాగన్నబాబు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈదరాడ హైస్కూల్లో విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ బత్తుల శ్రీనివాస ఆధ్వర్యంలో మట్టితో వివిధ ఆకతులతో విద్యార్థులు తయారు చేసిన వినాయక ప్రతిమలను అందజేశారు ప్రతిమల తయారీలో విద్యార్థుల ప్రతిభను హెచ్‌ఎం జి సాయిబాబా మరియు ఉపాధ్యాయులు అభినందించారు. **అంబాజీపేట:** మట్టి గణనాథుని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామంటూ ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మట్టి గణపతి ప్రతిమలను అందరికీ అందజేశారు. ఎంపిడిఒ ఎపిఎల్.నరసింహం మాట్లాడుతూ అందరూ మట్టి గణనాథులను పూజించి చవితిని సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. డిప్యూటీ ఎంపిడిఒ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించండి అందరూ పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ అవగాహన కల్పిస్తూ ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ంలో సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, మండల ప్రజా పరిషత్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు కేవీ సత్యనారాయణ, రామకృష్ణ,మండల విద్యా వనరుల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** మట్టి గణనాథుని పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఎస్‌ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని మండల పరిధి పొడగట్లపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నతపాఠశాలలో హెచ్‌ఎం శేషుకుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాలల్లో ముందస్తు చవితి ఉత్సవాలు

అమలాపురం: ఎస్‌పిఆర్‌బ్లూ(ఇయం) స్కూల్లో వినాయక చవిత వేడుకలు ఒక్కరోజు ముందుగానే ఘనంగా నిర్వహించారు. **మండపేట:**. మండపేట ఆపిల్ స్కూల్లో ఘనంగా వినాయక చవితి మంగళవారం నిర్వహించారు. **ఆలమూరు:** మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ పాఠశాలలో మంగళవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు వినాయక ప్రతిమకు పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సఖినేటిపల్లి:** అంతర్వేది దేవస్థానం గ్రామంలో మోడల్ ప్రైమరీ స్కూల్ నందు వినాయక చవితి సందర్భంగా విద్యార్థులచే బంక మట్టితో వినాయకుడి ప్రతిమలను తయారు చేయించారు.

కూటమి ప్రభుత్వం నిర్ణయంపై హర్షం

కొత్తపేట: వినాయక చవితి మండపాలకు ఉచిత విద్యుత్ కేటాయించిన కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు

జాగ్రత్తలు తీసుకోవాలి

అమలాపురం: వినాయక చవితి పండుగ నిర్వాహకులు, యాత్రికులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

CHANGE OF NAME

I, JUJJAVARAPU VENKATA RAYUDU, R/o 3-34/2, Near Siti Cable, Kanuru, Peravali Mandalam, E.G. Dist., A.P., Prevously Called As **JUJJAVARAPU VENKATA RAUYUDU** Has Been Changed My Name As **JUJJAVARAPU VENKATA RAYUDU.** My Name Hereinafter Called As **JUJJAVARAPU VENKATA RAYUDU** In Future Transactions.
- JUJJAVARAPU VENKATA RAYUDU.

IN THE COURT OF THE I ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION), KAKINADA
I.A. No.180/2024 in O.S.No.141/2024
Between:
Chinnam Venkata Reddy ...Petitioner/Plaintiff
and
Chanuboyina Venkateswarlu ...Respondent/Defendant
To: Respondent:
Chanuboyina Venkateswarlu, S/o. Veeraswamy, aged 64 years, Occ.: Business, R/o. D.No.17-2-59/275, Nookalamma Mnayam, Sanjay Nagar, Kakinada City, Kakinada Urban Mandal.
పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా మరియు పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **02-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
Dr. మేడపాటి ధర్మారెడ్డి
A.U.V.స్వామి
న్యాయవాదులు, ప్రతాప్ నగర్, కాకినాడ
సెల్: 8099505050

IN THE COURT OF THE I ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION), KAKINADA
O.S.No.141/2024
Between:
Chinnam Venkata Reddy ...Plaintiff
and
Chanuboyina Venkateswarlu ...Defendant
To: Defendant:
Chanuboyina Venkateswarlu, S/o. Veeraswamy, aged 64 years, Occ.: Business, R/o. D.No.17-2-59/275, Nookalamma Mnayam, Sanjay Nagar, Kakinada City, Kakinada Urban Mandal.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా మరియు పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **02-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
Dr. మేడపాటి ధర్మారెడ్డి
A.U.V.స్వామి
న్యాయవాదులు, ప్రతాప్ నగర్, కాకినాడ
సెల్: 8099505050

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్, హైదరాబాద్
O.S. No. 338/2024
Between:
D.B.Kagava ***...Plaintiff***
AND
Satuluri Ammaiah, S/o. Satyanandam, Hindu, aged 65 years, R/o. D.No. 30-16-5, St. Paul's Luthern Church Compound, Near Geetha Apsara Theatre, Rajamahendravaram, East Godavari District. ***...Defendant***
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 12-9-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **కె.వి.వి.సత్యనారాయణ**
26-8-2025 అడ్వకేట్, రాజమండ్రి

NOTICE
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE:KAKINADA
I.A.845/2023 in O.S.1017 of 2023
Between :
Vasireddy Chakradhara Rao@Babji ..Petitioner/Plaintiff
and
1) Medapati Mani Kumari
2) Medapati Sai Kiran Reddy ...Respondents/Defendants
To,
1. Medapati Mani Kumari, W/o. (Late) Ramesh Reddy, Age: 44 years, Occ: House Wife, R/o.Door No.3-16B-102/1, Santhi Nagar, Kakinada, Kakinada Junior Civil Judges Courts Jurisdiction. **(Respondent No.1)**
2. Medapati Sai Kiran Reddy, S/o. (Late) Ramesh Reddy, Age: 24 years, Occ: Private Employee, R/o Door No. 3-16B-102/1, Santhi Nagar, Kakinada, Kakinada Junior Civil Judges Courts Jurisdiction **(Respondent No.2)**
That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that both of you shall appear before the Hon'ble Court on **15-09-2025** either in person or through your advocate at **10.30 A.M,** if both of you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of notice published as per the orders of the Hon'ble Court dated:21-08-2025
BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street, KAKINADA. Cell: 9848945055

దస్తావేజులు పోయినవి

పిఠాపురం పట్టణమునకు చెందిన మదురబోయిన సాయిబాబా తండ్రి.వీర్రాజు గారికి పిఠాపురం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రేషన్ అయిన దస్తావేజు **నెం.3142/1981** చెందియున్నవి. సదరు దస్తావేజులను **ది.19-07-2025వ** తేదీన జిరాక్స్ నిమిత్తం పిఠాపురంలో మా ఇంటి వద్ద నుండి చర్చి సెంటర్‌లో జిరాక్స్ షాపుకు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.
మధురబోయిన సాయిబాబా
తండ్రి.వీర్రాజు, డో.నెం.6-3-137/బి,
మారెమ్మతల్లి గుడి వీధి, పిఠాపురం-533450
సెల్.9849964101

IN THE COURT OF THE 12TH ADDL.DISTRICT JUDGE-CUM-MACT, PRATHIPADU
M.V.O.P.No.36/2024
Between:-
తాకాసి శివ **...పిటిషనర్**
మరియు
దన్నిన శేఖర్ వగైరా **...రెస్పాండెంట్లు**
1st Respondent: దన్నిక శేఖర్ S/o వెంకటేశ్వ ర్రావు, వయస్సు 43సం॥లు,JCB డ్రైవర్, మట్టపల్లి వారి వీధి, సామర్లకోట.
పై నెంబరు వ్యాజ్యము నందు 1st Respondent కు కోర్టు ద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపినను కోర్టు సమన్లు అమలు కాకుండా తప్పించుకొనుచున్నారు. కావున **ది.09-09-2025** తేదీ ఉదయం **10.30ని॥లకు** కోర్టు యెదుట వ్యక్తిగతంగా కాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షములో కేసు నిర్ణయింపబడును శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియపర్చడమైనది.
జి.డి.ప్రసన్న కుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్.9395389211

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), వారి కోర్టులో
O.S.No. 178/2023
Between :
చిట్టూరి నాగశ్వేత, రిప్రజెంటెడ్ బై జి.పి. హోల్డర్ చిట్టూరి విశ్వనాధస్వామి ...వాది
మరియు
దొమ్మేటి దుర్గారావు ...ప్రతివాది
ప్రతివాది:
దొమ్మేటి దుర్గారావు, S/o. వెంకటేశ్వరరావు, వయస్సు 36 సం॥లు, షాపు నెం.1, డోర్.నెం.69-5-15/ఎ, గైగోలుపాడు, రమణయ్యపేట, కాకినాడ - 533005.
పై నెంబర్ దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. సదరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది. సదరు దావాలో మీరు **ది. 10-09-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీకు సదరు దావాలో ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలియచేయవలెను. లేనిచో మీ పరోక్షమున సదరు దావాను శ్రీ కోర్టువారు తీర్మానించుదురని తెలియచేయడమైనది.
ముత్తా వెంకన్న, అడ్వకేట్
కాకినాడ,సెల్: 9063829474

వేలం ప్రకటన
IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P. No.285/2024 in O.S.No.902/2022
Between:
Nallamilli Bhaskara Reddy ...DHr
and
Medisetty Srinivasa Rao ...JDr
పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDr తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.**10-09-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.
SCHEDULE: Item No.1: East Godavari District, Samalkota Mandal, Samalkota Sub-Registry, Samalkota Village, Manuguladibba Street, Ward No.2, Assessment No.1066007677, D.No.2-5-37/1, R.C.C. Daba House as two items, an extent of 243½ sq.yds. being bounded by:
East: 58½ feet - Item No.2 and house of Thota Sathi Raju, **West:** 49½ feet - Sandu Way, **South:** 23 feet - Raja Veedhi, **North:** 23½ feet - Wall of Sathi Dhanalakshmi.
Item No.2: 104 sq.yds. site bounded by:
East: 38½ feet - Thota Sathi Raju wall, **West:** 41 feet - Item No.1, **South:** 26½ feet - Wall of Akula Sathi Raju, **North:** 20½ feet - Wall of Gadala Pydamma.
With all easementary rights etc.
DHr Value: Rs.3,00,000/-
Amin Value: Rs.23,00,000/-, JDr Value: Not given
N.S.R.N.చౌదరి, అడ్వకేట్
డో.నెం.10-7-34, ధనుంజయ అపార్ట్‌మెంట్స్
రామారావుపేట, కాకినాడ, సెల్: 9848222565